# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
3-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:16

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## రేవంత్ దే పై 'చేయి'!

**ముగిసిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు**

**ప్రతిపక్షాలను పూర్తిగా డిఫెన్స్ లో పెట్టిన ముఖ్యమంత్రి**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. మార్చి 20న ప్రారంభమైన సభలు మొత్తం 11 రోజులపాటు కొనసాగాయి. రాష్ట్ర మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ను ప్రవేశపెట్టారు ఇదే సభలో. అయితే కెసిఆర్ హాజరవుతారని అంతా భావించారు.

కానీ ఆయన ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యారు. కేటీఆర్ తో పాటు హరీష్ రావు నేతృత్వంలో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అధికారపక్షంతో

- మిగతా 2వ పేజీలో

కాంగ్రెస్ పార్టీలో గొంతులు లేస్తున్నాయా? క్రమశిక్షణ గాడిలో తప్పుతోందా? డామేజ్ కంట్రోల్ చేయకపోతే కష్టమా? అంటే అవుననే సమాధానం సమాధానం వినిపిస్తోంది. ఈసారి బడ్జెట్ సమావేశాల్లో అది స్పష్టంగా కనిపించింది. గతానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీలో వ్యవహార శైలి బయటపడింది. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీలో కొంతమంది సీనియర్లు బాహటంగానే తమ వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఇది పార్టీకి ఎంత మాత్రం ప్రయోజనం కాదు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలానే నేతల స్వేచ్ఛగా కొనసాగిస్తే మళ్లీ పాత ధోరణి రావడం ఖాయమని కామెంట్స్ వినిపిస్తున్నాయి.





## కాంగ్రెస్‌లో అసంతృప్త జ్వాల!

**కట్టు దాటుతున్న క్రమశిక్షణ ..బాహటంగానే వ్యాఖ్యలు చేస్తున్న నేతలు**

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని డిఫెన్స్ లో పెట్టిన నేతలు**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** కోమటిరెడ్డి సంచలన కామెంట్స్.. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో చేసిన పనులకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని.. ఇతర ప్రాంతాల్లో కాంట్రాక్టర్లకు పెండింగ్లో పెడుతున్నారని వాపోయారు. అంతటితో ఆగకుండా ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ.. మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగడం లేదని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలకు అభివృద్ధి నిధులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేసాయి. కొంతకాలంగా

- మిగతా 2వ పేజీలో



## అమరావతికి ఆమోదముద్ర

**రాజ్యసభలోనూ ఏకగ్రీవం**

**బిల్లును రాష్ట్రపతికి పంపనున్న కేంద్రం**

**రాష్ట్రపతి సంతకంతో గెజిట్ విడుదల**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది.

మిగతా 2,3లో



## ఢిల్లీలో చిన్నబాబు!

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వణుకు**

**వైసిపి హయాంలో కుంభకోణాలకు కీలక ఆధారాలు**

**ప్రధానికి తెలియజేసేందుకే హస్తిన బాట పట్టిన నారా లోకేష్**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీని కలుసుకున్నారు.

మిగతా 2,లో




## వైసీపీకి భారీ డ్యామేజ్!

**జగన్ కొత్త రాజధాని ప్రకటనపై విమర్శలు**

**పార్లమెంటులో చట్టబద్ధత బిల్లు.. తాడేపల్లిలో ప్రెస్ మీట్**

**రాజధానిగా 'మావిగాన్' సూచన**

**సొంత పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరిచిన వైసిపి అధినేత**

**జాతీయస్థాయిలో సైతం చర్చ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీరుపై ఇప్పుడు అంతటా చర్చ నడుస్తోంది. ముఖ్యంగా అమరావతి రాజధాని విషయంలో ఆ పార్టీ తీసుకున్న స్టాండ్ విమర్శలకు గురిచేస్తోంది. ఆది నుంచి అమరావతిపై అదే వ్యతిరేకత కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ప్రజలు అమరావతిపై తీర్పు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దారుణంగా ఓడించారు. అయినా ఆ పార్టీ గుణపాఠాలు నేర్చుకోలేదు. ఐదేళ్ల వైసిపి పాలనలో

- మిగతా 2వ పేజీలో



## ఈ నెలలోనే నియోజకవర్గాల పునర్విభజన!

**పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టేందుకు కేంద్రం నిర్ణయం**

**ప్రత్యేక సమావేశాలు రెండు రోజులపాటు నిర్వహణ**

**ఎన్డీఏ ప్రభుత్వం వ్యూహం**

**క్రైమ్ మిర్రర్, ఢిల్లీ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం దూకుడు మీద ఉంది. దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సిద్ధమయ్యింది. అయితే ఈ నెలలోనే పార్లమెంటులో

- మిగతా 2వ పేజీలో

## అంబటి రాంబాబు పై కాపు నేతల ఆగ్రహం!

**కాపుల టైగర్ గా చిత్రీకరించడం పై వైసీపీలోనే అసంతృప్తి**

**సోషల్ మీడియాతో పాటు యూట్యూబ్ ఇంటర్వ్యూలతో హల్చల్**

**డ్యామేజ్ తప్పదు అంటున్న వైసీపీ కాపు నేతలు**

**పునరాలోచనలో జగన్**



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి అంబటి రాంబాబు తీరుపై కాపు నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాపు నేతల్లో తానే టైగర్ అన్నట్టు అంబటి రాంబాబు వ్యవహరిస్తున్నారు.

- మిగతా 2వ పేజీలో

## పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

**ఏడు మండలాల అప్పగింత బిజెపి పుణ్యమే**

**వికృతత్వాన్ని బయటపెట్టుకున్న కిషన్ రెడ్డి**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

3లో

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



## గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**పంచాయితీ నిధుల విడుదలే సాక్ష్యం**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 15వ ఆర్థిక సంఘం





# ఈ నెలలోనే నియోజకవర్గాల పునర్విభజన!

ఆ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకుగాను పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిసైడ్ అయినట్లు సమాచారం. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి 2026 తర్వాతే అని చట్టంలో స్పష్టం చేశారు. ఆ గడువు ముగుస్తుండడంతో ఇప్పుడు ఈ పునర్విభజన ప్రక్రియను ప్రారంభించాలని నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం. మరోవైపు మహిళా బిల్లుకు సంబంధించిన అంశాలు సైతం పునర్విభజనతో లింక్ అయ్యాయి. అందుకే వీలైనంత త్వరగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ప్రారంభించాలని చూస్తోంది కేంద్రం.

**దేశవ్యాప్తంగా సమానంగా పెంపు**

ఇప్పుడు ఉన్న లోక్సభ స్థానాలకు 50 శాతం వరకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. అయితే జనాభా ప్రాతిపదికన పెంచితే ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వ్యత్యాసం వస్తుంది. అది అంతిమంగా ప్రాంతీయ విభజనకు కారణం అవుతుంది. అందుకే మధ్య మార్గంగా ఒక ఫార్ములాను అనుసరించనుందట కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణకు పూనుకున్నాయి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా ఎక్కువ. అందుకే దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అయితే దేశంలో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతిపదికన నియోజకవర్గాలను పెంచేందుకు కేంద్రం సూత్రప్రాయంగా ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**తెలుగు రాష్ట్రాల్లో పెరగనున్న నియోజకవర్గాలు**

ప్రస్తుతం లోక్సభలో 543 ఎంపీ స్థానాలు ఉన్నాయి. పునర్విభజనతో ఆ సంఖ్య 780 నుంచి 850 వరకు పెంచాలని కేంద్రం నిర్ణయించుకుంది. అదే స్థాయిలో శాసనసభ స్థానాలు కూడా పెరగనున్నాయి. రాజకీయ ప్రాతినిధ్యం కూడా పెరిగే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి భారీగా నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉంది. అయితే ముఖ్యంగా తెలంగాణలో బిజెపికి అనుకూలంగా పునర్విభజన ప్రక్రియ జరిగే అవకాశం ఉందన్న ప్రచారం ఉంది. మరోవైపు ఏపీలో సైతం నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం 25 పార్లమెంట్ స్థానాలు ఉండగా మరో 13 వరకు పెరిగి ఆ సంఖ్య 38 కి చేరనుంది. తెలంగాణలో ప్రస్తుతం 17 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. మరో 8 వరకు పెరిగి 25 కు ఆ సంఖ్య చేరుకునే అవకాశం ఉంది. దీంతో ఆశావహులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు.

# అమరావతికి ఆమోదముద్ర

ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు రాజ్యసభలో గురువారం ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తంగా ఎపి రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. 'ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లు'కు రాజ్యసభ ఆమోదం తెలిపింది. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందగా, ఇప్పటికే లోక్సభలోనూ ఈ బిల్లుకు ఆమోదం లభించిన విషయం తెలిసిందే. దీంతో పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి పంపబడనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అధికారికంగా చట్టబద్ధత పొందనుంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ముఖ్యంగా రాజధాని విషయంలో ఉన్న అనిశ్చితి తొలగిపోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.రాజ్యసభలో ఈ బిల్లుపై జరిగిన చర్చ అనంతరం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సమాధానం ఇచ్చారు. ఏపీ రాజధాని అంశంపై ఉన్న అస్పష్టత పూర్తిగా తొలగిపోయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధప్రదేశ్ ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. ఇక, రాజ్యసభ విజిటర్స్ గ్యాలరీలో ఈ చర్చను వీక్షించిన ఏపీ మంత్రి నారా లోకేష్, ఇతర ఎంపీలు బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆనందాన్ని పంచుకున్నారు. 'జై అమరావతి' నినాదాలతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కౌగిలించుకుని, బిల్లు పై ఆయన చక్కగా మాట్లాడారని అభినందించారు. మొత్తంగా, అమరావతి చట్టబద్ధత బిల్లును లోక్సభ, రాజ్యసభలు ఏకగ్రీవంగా ఆమోదించడం రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు. ÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

# వైసీపీకి భారీ డ్యామేజ్!

అమరావతి పూర్తిగా నిర్వీర్యం అయింది. అటు మూడు రాజధానులను పట్టాలు ఎక్కించలేకపోయారు జగన్మోహన్ రెడ్డి. రాజధాని లేని రాష్ట్రంగా మార్చేశారు. ఇప్పుడు మరో ప్రతిపాదనతో ముందుకు వచ్చి అమరావతిని వ్యతిరేకిస్తున్నారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న స్టాండ్.. జగన్మోహన్ రెడ్డి అనుసరిస్తున్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది.

**అమరావతిపై విషం**

నిన్ననే పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. లోక్సభలో బిల్లు పాస్ అయింది. రాజ్యసభలో సైతం ఆమోదానికి నోచుకుంది. రాష్ట్రపతి సంతకంతో గెజిట్ నోటిఫికేషన్ రానుంది. అయితే ఒకవైపు లోక్ సభలో బిల్లు రాగా.. అదే సమయంలో మీడియాతో మాట్లాడారు జగన్మోహన్ రెడ్డి. మళ్లీ పాత మాటలనే చెబుతూ అమరావతిపై విషం చిమ్మె ప్రయత్నం చేశారు. సొంత రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి తాను పాతాళంలోకి పోయిన ఆయన సిగ్గు తెచ్చుకోలేదు. అమరావతి విషయంలో పాత ఆరోపణలు చేశారు. గంటల తరబడి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన తాము వస్తే అమరావతిలోనే రాజధాని ఉంచుతాం అని మాత్రం చెప్పలేదు.

**కొత్త రాజధాని ప్రతిపాదన..**

అయితే అమరావతిని వ్యతిరేకిస్తున్న జగన్మోహన్ రెడ్డి కొత్త రాజధాని ప్రతిపాదన తెచ్చారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు వరకు కొత్త రాజధాని ప్రకటించాలని.. దానికి మావిగన్ అని ఇంగ్లీష్ పేరు పెట్టాలని సూచించారు. మచిలీపట్నంలో మొదటి రెండు అక్షరాలు.. విజయవాడలోని మొదటి రెండు అక్షరాలు.. గుంటూరులోని మొదటి మూడు అక్షరాలతో ఈ పేరు పెట్టాలని సూచించారు. అయితే జగన్మోహన్ రెడ్డి కొత్త రాజధాని డిమాండ్ తో మరోసారి ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైతం తప్పుపడుతున్నాయి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలను. ఇప్పటివరకు రాజధాని విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలా రకాల డ్యామేజ్ జరిగింది. ఇప్పుడు అవి చాలదన్నట్టు కొత్త రాజధాని ప్రతిపాదన చేయడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. జగన్మోహన్ రెడ్డి రాజధానులను చాలా చిన్నచూపు చూస్తున్నట్టు కనిపిస్తున్నారు. ముఖ్యంగా విభజిత ఏపీతో ఆయన ఓ ఆట ఆడుకుంటున్నారు. ఆయన తీరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇదేం పిచ్చి అనే వ్యాఖ్యానాలు చేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పార్లమెంటులో అమరావతి చట్టబద్ధతపై చర్చ జరుగుతుండగానే జగన్మోహన్ రెడ్డి చేసిన ఈ ఫీట్లు ఆ పార్టీకి డ్యామేజ్ చేసేలా ఉన్నాయి.

**జాతీయస్థాయిలో చర్చ..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై ఇప్పుడు జాతీయస్థాయిలో కూడా విస్తృతమైన చర్చ నడుస్తోంది. ఆ పార్టీకి ఒక విధానం అంటూ లేదన్న విమర్శలు ఉన్నాయి. లోక్సభలో అయితే ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ రాజకీయ పార్టీ కూడా అమరావతి చట్టబద్ధతను వ్యతిరేకించలేదు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేసింది. అయితే ఒక విధానం పరమైన నిర్ణయాల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఒక అజెండా ఉండదన్న అభిప్రాయం జాతీయ పార్టీలో ఉంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై ప్రధాని మోడీ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పార్లమెంటు నిర్ణయాలని జగన్మోహన్ రెడ్డి సవాల్ చేయడం కూడా ప్రధాని దృష్టికి వెళ్లినట్లు సమాచారం. మొత్తానికి అయితే రాజధానుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ డ్యామేజ్ జరుగుతోంది.

# కాంగ్రెస్‌లో అసంతృప్త జ్వాల!

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పదవి ఆశిస్తూ వస్తున్నారు. రాజగోపాల్ రెడ్డి. ఇప్పటికే ఆయన సోదరుడు కోమటిరెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. సమీకరణల దృష్ట్యా రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ దక్కడం లేదు. దీంతో తీవ్ర అసహనంతో ఉన్న రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు చేసినంత పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవిపై కూడా మాట్లాడుతున్నారు.

**రాములమ్మ విశ్వరూపం..**

శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి సారి కాంగ్రెస్ ప్రభుత్వం పై తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటని ప్రశ్నించారు. వారికి ఎన్నో రకాల హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. 25 వేల రూపాయల గౌరవ భృతి కూడా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. ఉద్యమకారులు లేకుంటే సీఎం అయినా.. మంత్రులు అయినా ఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు. అటు శాసనసభలో ఎమ్మెల్యే.. ఇటు శాసనమండలిలో ఎమ్మెల్సీ ఒకే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఒక్కమాటలో చెప్పాలంటే సీఎంతో పాటు మంత్రుల ప్రస్తావన తీసుకురావడం చూస్తుంటే వారిలో అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోంది.

**క్రమేపీ మారుతున్న సీన్..**

ఇటీవల కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేత జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. గత కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న ఆయన పార్టీని వీడారు. ఈ క్రమంలో కాంగ్రెస్ హై కమాండ్ పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ విమర్శలు చేశారు. అయితే నేరుగా సీఎంను టార్గెట్ చేస్తుండడం మాత్రం మారుతున్న పరిణామాలకు సంకేతం. ఇలా విమర్శలు చేస్తున్న వారంతా కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు కావడం గమనార్హం. మంత్రి పదవులు దక్కలేదని.. తాము ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కడం లేదన్న వారు ఇప్పుడు బాహాటంగానే తమ అసంతృప్తిని వెళ్ళగకుతున్నారు. కొద్దిరోజులపాటు కాంగ్రెస్ పార్టీలో అసంతృప్త స్వరాలు పెద్దగా బయటపడలేదు. కానీ జీవన్ రెడ్డి బయటకు వెళ్లి పోవడం.. పార్టీలో సీనియర్లు ఉండగా తన సహచరుడు వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ పదవి ఇవ్వడం.. శాసనసభలో ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీ గళం ఎత్తడం చూస్తుంటే మాత్రం.. కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి అదుపు దాటుతోందన్న అనుమానాలు ఉన్నాయి. మరేం జరుగుతుందో చూడాలి..

# రేవంత్ దే పై 'చేయి'!

(మొదటి పేజీ తరువాయి)

ధీటుగా తలపడ్డారు. కానీ ఈ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డిది పై చేయి అయినట్టు అయింది. ఒక వ్యూహం ప్రకారం ఆయన గులాబీ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీని అడుగడుగునా ఇరకాటంలో పడేసారు.

**గట్టి యుద్ధం..**

ప్రాజెక్టుల నుంచి రాజకీయం వరకు అనేక అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య ఒక రకమైన యుద్ధం జరిగింది. కెసిఆర్ సభకు రాకపోవడం పై సీఎం రేవంత్ రెడ్డి పదేపదే కార్నర్ చేయడం కనిపించింది. కాలేశ్వరం విషయంపై అటు బిజెపిని.. ఇటు కేంద్రాన్ని సీఎం నిలదీశారు. గులాబీ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై చేసిన వ్యాఖ్యలు, ప్రవర్తించిన తీరు తీవ్ర వివాదానికి దారి తీసింది. దీంతో కౌశిక్ రెడ్డి విషయాన్ని సభా హక్కుల సంఘానికి సిఫారసు చేయాలని సాక్షాత్ సీఎం రేవంత్ రెడ్డి కోరడం గమనార్హం.

**రేవంత్ హైలెట్..**

ఈ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైలెట్ అయ్యారు. ముఖ్యంగా హరీష్ రావు కుటుంబం అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ అవినీతికి పాల్పడిందని బిఆర్ఎస్ పరస్పర ఆరోపణలతో సభ దద్దరిల్లింది. దీంతో చివరి రెండు రోజులు బీఆర్ఎస్ సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేశారు. మొత్తంగా సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ సమావేశాల్లో తనదైన ముద్ర చూపించగలిగారు. ఆయన ఏకకాలంలో అటు బిజెపిని.. ఇటు గులాబీ పార్టీని ఇరకాటంలో పెట్టగలిగారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి లాలూచీ రాజకీయాలు నడుస్తున్నాయి అంటూ గులాబీ పార్టీతో పాటు కాషాయ దళానికి లింక్ చేసి విమర్శలు చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విషయంలో బిఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టే క్రమంలో.. హరీష్ రావు కుటుంబ అవినీతిని బయటపెట్టారు. ధరణి పోర్టల్ తో హరీష్ కుటుంబం అడ్డగోలుగా ఆస్తులు తగ్గించుకున్న విషయాన్ని అనూహ్యంగా బయటపెట్టి.. పూర్తిగా డిఫెన్స్ లో పడేశారు గులాబీ పార్టీని. మొత్తంగా చూస్తే బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ ఒక వ్యూహాత్మకంగా అడుగులు వేసినట్టు కనిపించారు.

# అంబటి రాంబాబుపై కాపు నేతల ఆగ్రహం!

(మొదటి పేజీ తరువాయి)

ఇది అంత మాత్రం మిగతా నేతలకు మింగుడు పడడం లేదు. ఏపీ సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అంబటి రాంబాబు అరెస్టయ్యారు. అయితే దానిని కాపుల అంశంగా మార్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ముఖ్యంగా కాపులను కూటమి అనగదొక్కుతుందన్న ఆరోపణలను బలంగా తీసుకెళ్లేందుకు నిర్ణయించింది. అందుకే జైల్లో ఉన్న అంబటిని.. ఆయన కుటుంబానికి పరామర్శలు వెలువెత్తాయి. అయితే ఇదే ఆధునిక ఇప్పుడు అంబటి రాంబాబు తనను తాను అతిగా ఊహించుకున్న తీరు సాటి కాపు నేతలకు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు.

**సోషల్ మీడియాలో హల్ చల్..**

ఇటీవల సోషల్ మీడియాలో సైతం విస్తృత ప్రచారం అవుతున్నారు అంబటి రాంబాబు. వరుసగా యూట్యూబ్ ఛానల్ లకు ఆయన ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబును కాపుల టైగర్ గా చిత్రీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన మైండ్ సెట్ కూడా టైగర్ చుట్టూ తిరుగుతోందట. అందుకే తనను తాను ప్రత్యేకం అని చూపించుకునే ప్రయత్నాల్లో ఉన్నారట.. సోషల్ మీడియా టీంను ఏర్పాటు చేసుకొని విస్తృతంగా ప్రచారం చేసుకోవడం.. డబ్బులు ఖర్చు పెట్టి యూట్యూబ్ ఇంటర్వ్యూలు ఇవ్వడం వంటివి చేస్తున్నారో అని సొంత పార్టీ శ్రేణులు వ్యాఖ్యానిస్తున్నాయి. ఎన్నడు పార్టీ అధికారంలో ఉంటే కాపుల గురించి పట్టించుకోని అంబటి రాంబాబును.. ఇప్పుడు కాపుల టైగర్ గా చిత్రీకరించడాన్ని ఎక్కువ మంది తప్పు పడుతున్నారు. కేవలం వైసీపీ రాజకీయం కోసమే అంబటి రాంబాబును హైలైట్ చేస్తుండడం మాత్రం విమర్శలకు తావిస్తోంది.

**ముద్రగడలాంటివారు ఉన్నా..**

కాపుల రిజర్వేషన్ కోసం పోరాడిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అంబటి రాంబాబుకుమించి రాజకీయం చేసిన వారు అదే పార్టీలో కొనసాగుతున్నారు. కానీ ఇప్పుడు అంబటి రాంబాబు చేస్తున్న ఓవరాక్షన్ మిగతా నేతలకు ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. దీనిపై కాపు నేతలు ఆగ్రహంగా ఉన్నట్లు పొలిటికల్ సర్కిల్లో ప్రచారం సాగుతోంది. తామంతా ఎప్పటినుంచో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుంటే.. అంబటి రాంబాబును కాపుల టైగర్ గా చిత్రీకరించడం ఏమిటి అని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. అంబటి రాంబాబు ఓవర్ యాక్షన్ తగ్గించకపోతే నష్టం జరుగుతుందని మెజారిటీ కాపు నేతలు అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డికి సైతం ఫిర్యాదులు వెళుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు కాపు నేతల నుంచి వస్తున్న ప్రతిపాదనలతో జగన్మోహన్ రెడ్డి సైతం పునరాలోచనలో పడ్డారట. ఇటీవల సోషల్ మీడియాలో అంబటి రాంబాబు హవా కొనసాగుతోంది. యూట్యూబ్ ఇంటర్వ్యూలు కూడా ఎక్కువగా ఇస్తున్నారు. అయితే అవి డబ్బులు ఇచ్చి చేసుకున్నవి గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**కాపు నేతలు కోకొల్లలు..**

అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు చాలామంది కాపు నేతలు ఉన్నారు. వారిని వదిలేసిన జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబును మాత్రమే హైలెట్ చేస్తుండడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చర్చకు దారితీస్తోంది. అయితే జైలు కు వెళ్ళినప్పుడు అంబటి రాంబాబును కాపుల టైగర్ గా చిత్రీకరించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి అంబటి రాంబాబు వెనుక ముందు చూడడం లేదు. పైగా జగన్మోహన్ రెడ్డి తర్వాత తానే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఆయన అరెస్టు జరిగింది సీఎం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో. కానీ అదేదో కాపుల గురించి జైలుకు వెళ్లినట్టు ప్రమోట్ చేశారు. అంబటి రాంబాబును నమ్ముకుంటే కాపులు దూరం అవుతారని అదే పార్టీకి చెందిన కాపు నేతలు హెచ్చరిస్తున్నారట. అందుకే జగన్మోహన్ రెడ్డి రంగంలోకి దిగి అంబటి కంట్రోల్ చేస్తారని ఆ పార్టీలోనే ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# పార్లమెంట్ సాక్షిగా అబద్ధాలు

హైదరాబాద్,ఏప్రిల్2(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు. కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ది కోసం అబద్ధాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు



ప్రచారాన్నే కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? . మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి? అంటు నిలదీశారు. పంట పొలాల్లో పారుతున్న కాలేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం. వచ్చేందుకు మీకు దమ్ముందా? అంటూ సవాల్ విసిరారు. క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని వ్యాఖ్యనించారు. గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలే నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధం అంటారా? అవివేకం అంటారా ? చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని, దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే ' అని వెల్లడించడం మీ కళ్ళకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడిన దాన్ని సమర్థించకపోగా ఉల్టా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డాడని హరీష్‌రావు విమరించారు. 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని రిప్రెజెంట్ చేయకుండా సప్రెస్ చేస్తుండటం సిగ్గుచేటని పేర్కొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కేంద్రం పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి)**

సిఫార్సుల మేరకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత నిధులు విడుదలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీల కోసం రూ.619.85 కోట్లు విడుదల చేయడాన్ని స్వాగతించారు కేంద్ర మంత్రి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రాన్ని అక్షరాలా ఆచరణలో పెడుతూ ప్రతి గ్రామం సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. కేంద్రం విడుదల చేసిన రూ.619.85 కోట్ల నిధుల్లో రూ.371.91 కోట్లు టైడ్ గ్రాంట్, రూ.247.94 కోట్లు అన్ టైడ్ గ్రాంట్ కింద ఉన్నాయన్నారు. టైడ్ గ్రాంట్ నిధులతో గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, వర్షపు నీరు సంరక్షణ, ప్రజల జీవన ప్రమాణాల పెంపు వంటి అనేక పనులు చేయవచ్చున్నారు. అన్ టైడ్ గ్రాంట్ నిధులను మాత్రం స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభల్లో నిర్ణయం తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు కేంద్రం నుంచి రాష్ట్రాలకు అందిన వెంటనే ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు 10 పని దినాలలోపు సంబంధిత గ్రామ పంచాయతీలకు నిధులను వెంటనే బదిలీ చేయాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం జరిగితే రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాల(ఎస్‌డీఎల్)పై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం గ్రామ పంచాయతీలకు వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కేంద్రం విడుదల చేసిన నిధులకు సమానంగా మ్యాచింగ్ గ్రాంట్లు విడుదల చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. తాజాగా 2025-26కు సంబంధించి రూ.619.85 కోట్లను మొదటి విడత కింద విడుదల చేసింది. ఇక, 16 ఆర్థిక సంఘం కింద 2026-27 నుంచి 2030-31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలు రూ.9,968 కోట్లను గ్రాంట్ రూపంలో కేంద్రం నుంచి పొందనున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించని కారణంగా.. రెండేళ్ల పాటు (2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన) నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగిన తర్వాత కేంద్రం వాటిని విడుదల చేసింది. తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులనూ కేంద్రం విడుదల చేసింది. గతంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించాయి. అయినప్పటికీ.. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించగానే నిధులను విడుదల చేసింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను రేండెళ్లపాటు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలనతో రాష్ట్ర ప్రభుత్వం నెట్టుకొచ్చింది.

# ఘనంగా ఐలపూర్ మానిక్ యాదవ్ జన్మదిన వేడుకలు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02:** పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలపూర్ మానిక్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. మానిక్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, అభిమానులు, అనుచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు కూడ ముందుండి నిర్వహించే మానిక్ యాదవ్ రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. మానిక్ యాదవ్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. స్థానిక యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మానిక్ యాదవ్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



స్థానిక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం నియోజకవర్గంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.



## ఫిరోజ్ నగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి ర్యాలీ..

**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మాడ్గుల మండలం ఫిరోజ్ నగర్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం రాత్రి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, హిందూ సోదరులు ,ఆడపడుచులు, చిన్నారులు అందరూ ఐక్యంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. ర్యాలీ మొత్తం గ్రామం అంతా శోభాయాత్రగా సాగుతూ భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో మార్మోగించారు. యువత భారీగా పాల్గొని డప్పులు, తాళాలు మోగిస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి పర్వదినం ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం కొనసాగాలని కోరారు. చివరగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ గోసుల వెంకటేష్ యాదవ్, వార్డ్ మెంబర్ శేఖర్ గౌడ్, యాతం రాజు, రాచమళ్ళ రాకేష్,కడ్తాల రమేష్, కడ్తాల నరేష్, యాతం వెంకటయ్య, కుకూట్ల జంగయ్య, దాసరి శ్రీశైలం, యూత్ నాయకులు దాసరి శేఖర్,కొప్పుల మహేష్,బన్నే శేఖర్,కడారి శివ,కడారి సాయి,కడారి గణేష్, హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున ర్యాలీ లో పాల్గొన్నారు.

# పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

## సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం ,ఏప్రిల్ 02, (క్రైమ్ మిర్రర్):** గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకే తమ మొదటి ప్రాధాన్యతని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అన్నారు. గురువారం నారాయణపురం మండల కేంద్రంలో రైతు వేదికలో "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"99 లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జయశ్రీ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలతో చర్చించారు. అర్హులైన ప్రతి పేదవారికి పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. నారాయణపురం గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మార్గాలవుతాయని సూచించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మి,షాది ముబారక్,మహిళా శక్తి,రైతు భరోసా, మహిళా సంఘాల వడ్డీ రుణాలు ఆయా సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు సూర పెల్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ,పందుల యాదగిరి గౌడ్, సభావత్ రఘు, పట్నం బాలకృష్ణ, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, చింతల శైలజ సత్యనారాయణ, సింగపంగా ప్రశాంతి రమేష్, ఎండి హలీమా యూసుఫ్, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో చిన్నబాబు!

సో వాట్? అంటే కచ్చితంగా ఏదో జరుగుతోందన్న అనుమానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఏర్పడింది. లోకేష్ అంతరంగం, వ్యూహం అంతు పట్టడం లేదు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపేందుకే.. లోకేష్ ఢిల్లీ బాట పట్టినట్లు ప్రచారం జరుగుతోంది. కానీ అంతకుమించి వ్యూహం ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. లోకేష్ పక్కా వ్యూహంతోనే ఢిల్లీలో అడుగుపెట్టినట్లు సమాచారం. రెండు మూడు నెలల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ కుదుపు ఖాయమని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. లోకేష్ పర్యటన కొంతమంది వైసిపి నేతల చుట్టూ ఉచ్చు పన్నేందుకే నన్న టాక్ వినిపిస్తోంది. నారా లోకేష్ ఢిల్లీ పర్యటన చేస్తున్న ప్రతిసారి ఏదో ఒక సంచలనం నమోదు అవుతూనే ఉంది.

**సంచలన అంశాలు వెలుగులోకి..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చాలా రకాల కుంభకోణాలు జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు ఇందులో పాలుపంచుకున్నారు. వారంతా ఇప్పుడు ఊచలు లెక్కించాల్సి వస్తోంది. ముఖ్యంగా మద్యం కుంభకోణం ఆ పార్టీని కలవరపెడుతోంది. తాజాగా ఈ దర్యాప్తులో సంచలన విషయాలు బయటకు రావడంతోనే లోకేష్ ఢిల్లీ పర్యటనకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీకి ఆధారాలతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లోకేష్ వివరించే ప్రయత్నం చేశారని సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తే.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మూడినట్టే. ఆ పార్టీకి ఇప్పుడు భయం పట్టుకున్నట్లు తెలుస్తోంది.

# నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

## మోటకొండూరు ఎస్సై డి అశోక్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 02:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, సీసీ కెమెరాలు ఉంటే నేరాలు చేయాలన్న ఆలోచన రాకుండా ఉంటుందని మోటకొండూరు ఎస్సై డి అశోక్ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని తేర్యాలలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి నివేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో ప్రజలు సహకారం అందించాలని కోరారు. యువత 16 నుండి 19వరకు టీనేజ్ లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని ,గాలికి వదిలేస్తే పెడదారి పట్టే అవకాశాలు ఉంటాయని అన్నారు. గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితా లను నాశనం చేసుకుంటు న్నారని ఎవరైనా అలాంటివారు ఉన్నట్లయితే తమకు తెలియజేయాలని కౌన్సిలింగ్ ద్వారా వారి జీవితాలను మార్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. సర్పంచ్ మంత్రి లతా స్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో శివాలయం నిర్మాణం,చెక్ డ్యాం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు మంజూరు కోసం సిపారసు చేసి నట్లు,మంజూరు రాగానే పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో తేర్యాలను రైజింగ్ తేర్యాలగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ మహేష్ ,టి ఎ మంగమ్మ,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ బాజ మోహన్,వార్డు సభ్యులు బుంగపట్ల శ్రీను, చిన్నం రమేష్,రేగు రజిత,ఇంద్రాల ప్రహ్లాద,అండాలు, ఆశా కార్యకర్తలు అరుణ,అంగన్ వాడి కార్యకర్తలు మంగమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకోవాలి

## టి బి జిల్లా నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 02:** ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా టి బి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని చాడలో ప్రజాపాలన- ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా ఎన్ సి డి, టి బి స్క్రీనింగ్ క్యాంపు సర్పంచ్ ఆకుల శ్రీనివాస్,డాక్టర్ విజయ్, హరికలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బి.పి, షుగర్, క్యాన్సర్, టిబి, రక్త పరీక్షలు చేసి 130 మందికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి భువనేశ్వర్,వైద్య సిబ్బంది నరసింహ, శ్రీనివాస్, సైదులు, నటిష్, జ్యోతి, సుభాషిని, అరుణ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఆశా కార్యకర్తలు రమ, మంజు ,జానమ్మ, గౌతమి, గ్రామ అధికారులు, నాయకులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




## పంచముఖి హనుమాన్ దేవాలయంలో జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 02 క్రైమ్ మిర్రర్:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మందమర్రి పట్టణం పాలచెట్టు ఏరియాలోని పంచముఖి హనుమాన్ దేవాలయంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ పూజారి కృష్ణకాంత్ ఆచార్య తెలిపారు. ఈ కార్యక్రమానికి బెలంపెల్లి ఎసిపి కిరణ్ కుమార్ దంపతులు, మందమర్రి సిఐ రమేష్, ఎస్ఐ నరేష్ హాజరై ప్రత్యేక పూజలు పంచామృత అభిషేకం పాలాభిషేకంలో పాల్గొన్నారు అని తెలిపారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని అన్నారు. పూజ అనంతరం హనుమాన్ మాల ధారణ స్వాములు కొండగట్టుకు మాల విరమణకు బయలుదేరారని తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామ సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారి దశరథ నాయక్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగందర్,ఏపీఓ పరశురాములు, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్,విద్యుత్ శాఖ,ఆరోగ్య శాఖ సిబ్బంది,సర్పంచ్ కుంభంవెంకటపాపిరెడ్డి,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు మరియు గత 2 సంవత్సరాలుగా లబ్ధి పొందిన పథకాల గురించి వివరంగా వివరించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఈ పథకాల లబ్ధిని పొందే విధంగా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## శంషాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 316వ వర్ధంతి ఘనంగా నిర్వహణ






**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** శంషాబాద్ మండల కేంద్రంలో మండల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంతంగి విఠలయ్య గౌడ్ ఆధ్వర్యంలో తొలితెలుగు బహుజన సామ్రాజ్యాధిపతి, బహుజన రాజు కీ.శే. సామ్రాట్ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ 316వ వర్థంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బహుజన నాయకులు పాల్గొని పాపన్న మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన బహుజన సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాపన్న మహారాజ్ ధైర్యసాహసాలు, బహుజనుల కోసం చేసిన పోరాటం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాళ్లబండి పవన్ కుమార్ గౌడ్‌తో పాటు దూడల వెంకటేష్ గౌడ్, దేవులపల్లి సుధాకర్ గౌడ్, గొరిగె నందరాజు గౌడ్, ఎస్. ప్రభాకర్ గౌడ్, బొమ్మల దవనాకర్ గౌడ్, మందడి శివకుమార్ గౌడ్, ఈదుల నర్సింహా గౌడ్, అల్లం జనార్ధన్ గౌడ్, టీ. కుమార్ గౌడ్, పంతులు చెన్నయ్య ముద్రాజు, ఎల్గని నరేందర్ గౌడ్, కే. కృష్ణా గౌడ్, పోతనపల్లి లాలయ్య గౌడ్, ఎస్. కరుణాకర్ గౌడ్, కే. శరత్ బాబు గౌడ్, గణేష్ గుప్తా, మహేందర్ రెడ్డి, చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు....

**భారతదేశం నేడు ఒక చారిత్రాత్మక మలుపులో ఉంది. ఒకవైపు ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు, అత్యాధునిక షాపింగ్ మాల్స్‌తో మన నగరాలు ప్రపంచ పటంలో మెరుస్తుంటే, మరోవైపు అదే నగరాల గుండెల్లో పేదరికం నిశ్శబ్దంగా వేళ్లూనుకుంటోంది. 21వ శతాబ్దపు భారతదేశంలో నగరీకరణ అనేది కేవలం భౌగోళిక మార్పు మాత్రమే కాదు, అది ఒక సామాజిక విస్ఫోటనం. గత రెండు దశాబ్దాలుగా మన నగరాలు అద్భుతమైన పరివర్తనకు సాక్ష్యమిచ్చాయి.**

నగరానికి సేవ చేస్తున్నారు కానీ, నగర అభివృద్ధిలో భాగస్వాములు కాలేకపోతున్నారు. సరైన విద్య, శిక్షణ లేని వలస కార్మికులు తక్కువ వేతనానికి ఎక్కువ గంటలు పనిచేయాల్సి వస్తోంది. ఇది వారిని పేదరికపు ఊబిలో మరింత లోతుకు తొక్కివేస్తోంది. నగరాల్లో భూమి ధరలు పెరగడం అభివృద్ధికి సూచిక అని భావిస్తారు, కానీ అది పేదవాడి సొంతింటి కలపై గొడ్డలి పెట్టుగా మారుతోంది. రియల్ ఎస్టేట్ రంగం కేవలం సంపన్నుల కోసం లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీల ను నిర్మిస్తోంది. అభివృద్ధి పేరుతో బస్తీలను తొలగించి, వారిని నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన

నెట్టేస్తోంది. కరోనా వంటి సమయాల్లో ఆన్‌లైన్ విద్య పేద పిల్లలకు అందని ద్రాక్షగా మారింది. ఇది భవిష్యత్తులో వారి ఉపాధి అవకాశాలను దెబ్బతీసి, పేదరికాన్ని ఒక తరం నుండి మరో తరానికి బదిలీ చేస్తోంది. నగర పేదరికం కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, అది సామాజిక విఘాతానికి దారితీస్తుంది. సంపన్నుల విలాసవంతమైన జీవితాలను దగ్గరుండి చూస్తున్న బస్తీ యువతలో ఒక రకమైన అసహనం, నిరాశ పెరుగుతోంది. ఇది వారిని నేరాల వైపు లేదా మాదకద్రవ్యాల వైపు మళ్లేలా ప్రేరేపిస్తోంది. ఒకే నగరంలో రెండు వేర్వేరు ప్రపంచాలు ఉండటం

# నగరాలు పెరుగుతున్నాయి.. కానీ పేదరికం ఎందుకు తగ్గడం లేదు?

కానీ, ఈ 'స్మార్ట్' వెలుగుల వెనుక దాగిన 'మురికి' వాస్తవాలను మనం విస్మరించలేం. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 31.16 శాతం ప్రజలు నగరాల్లో నివసిస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 35 శాతం దాటిందని అంచనా. 2030 నాటికి మన దేశ జనాభాలో సుమారు 40 శాతం మంది నగరవాసులుగా మారుతారని గణాంకాలు చెబుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి నగరాలు గ్లోబల్ హబ్‌లుగా అవతరించాయి. అయితే, ఈ గణాంకాల వెనుక ఒక భయంకరమైన సత్యం ఉంది. నగరాలకు వలస వచ్చే వారిలో మెజారిటీ ప్రజలు ఉపాధి కోసం వచ్చే అసంఘటిత రంగ కార్మికులే. వీరు నగర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నప్పటికీ, నగర ఫలాలను మాత్రం అందుకోలేకపోతున్నారు. నగరాల్లో నివసించడం నేడు ఒక విలాసంగా మారిపోయింది. ముఖ్యంగా మహానగరాల్లో మధ్యతరగతి ప్రజలే అద్దెలు కట్టలేక అల్లాడిపోతుంటే, ఇక పేదవారి పరిస్థితి వర్ణనాతీతం. ఒకప్పుడు నగరం అంటే అవకాశాల నిలయం, కానీ ఇప్పుడు అది ఖర్చుల నిలయంగా మారింది. గృహ అద్దెలు సామాన్యుడి ఆదాయంలో సగానికి పైగా హరిస్తున్నాయి. ఫలితంగా, పేద ప్రజలు మురుగు కాలువల పక్కన, రైల్వే ట్రాక్‌ల సమీపంలో అపరిశుభ్రమైన బస్తీల్లో నివసించాల్సి వస్తోంది. గ్రామాలతో పోలిస్తే నగరాల్లో నిత్యావసర వస్తువుల ధరలు చాలా ఎక్కువ. రవాణా ఖర్చులు, విద్యుత్ బిల్లులు కలిపితే నెలాఖరుకు చేతిలో చిల్లిగవ్వ మిగలని పరిస్థితి ఏర్పడుతోంది. ఆధునిక నగరాలు జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ (ఖఅశీష్రీవసస్త్రవ జుఎశీఅశీఎవ) పై నడుస్తున్నాయి. ఇక్కడ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, మేనేజర్లకు లక్షల్లో జీతాలు లభిస్తాయి. కానీ, అదే నగరంలో భవన నిర్మాణ కార్మికుడు, సెక్యూరిటీ గార్డు, లేదా డెలివరీ బాయ్ చేసే శ్రమకు తగిన గుర్తింపు గానీ, వేతనం గానీ లభించడం లేదు. నేడు వేలమంది యువకులు డెలివరీ యాప్స్‌లో పనిచేస్తున్నారు. వీరికి సామాజిక భద్రత లేదు, ఇన్సూరెన్స్ లేదు, స్థిరమైన పని గంటలు లేవు. వీరు



ఇళ్లకు తరలిస్తున్నారు. దీనివల్ల వారి ఉపాధి దెబ్బతింటోంది. రవాణా ఖర్చులు పెరిగి వారు మరింత పేదరికంలోకి జారుకుంటున్నారు. చట్టబద్ధమైన గృహ వసతి లేకపోవడంతో పేదలు స్క్వాటర్ సెటిల్మెంట్స్ లో ఉంటున్నారు. వీరికి పట్టాలు లేకపోవడంతో ఎప్పుడు ఖాళీ చేయిస్తారో అన్న భయం వెంటాడుతూనే ఉంటుంది.

నగరాల్లో ప్రపంచస్థాయి కార్పొరేట్ ఆసుపత్రులు, అంతర్జాతీయ పాఠశాలలు ఉన్నాయి. కానీ అవి కేవలం ధనికులకే పరిమితం. పేదలు ఇప్పటికీ సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆసుపత్రులపై, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడుతున్నారు. బస్తీల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ఎక్కువగా వస్తుంటాయి. ఒక చిన్న అనారోగ్యం పేద కుటుంబాన్ని అప్పుల ఊబిలోకి

సామాజిక సామరస్యానికి ప్రమాదకరం. నగరాలు కేవలం యంత్రాలు కావు, అవి మనుషుల జీవన కేంద్రాలు. నిజమైన నగరీకరణ అంటే మురికివాడలు లేని నగరం కాదు, పేదరికం లేని నగరం. నగర మాస్టర్ ప్లాన్‌లలో పేదల గృహ వసతికి కనీసం 20-25 శాతం స్థలాన్ని కేటాయించాలి. వారు పనిచేసే చోటుకు సమీపంలోనే తక్కువ అద్దెకు ఇళ్లు ఉండాలి. ప్రభుత్వాలు కేవలం ఐటీ రంగంపైనే కాకుండా, అసంఘటిత రంగ కార్మికుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి అర్బన్ స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+ూ) మాదిరిగా నగరాల్లో కూడా పేదలకు కనీస పని దినాలు కల్పించే చట్టం రావాలి. చౌకైన మరియు వేగవంతమైన ప్రజా రవాణా వ్యవస్థ ఉంటేనే పేదలు తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించి ఉపాధి పొందగలరు. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మార్పును తీసుకురాలేవు. కార్పొరేట్ సంస్థలు తమ జూ= నిధులను కేవలం మొక్కలు నాటడానికో, పెయింటింగ్‌లు వేయడానికో కాకుండా, బస్తీల్లో నాణ్యమైన విద్య, వైద్యం అందించడానికి వెచ్చించాలి. పౌరులుగా మనం కూడా మన ఇళ్లలో, ఆఫీసుల్లో పనిచేసే వారి పట్ల మానవత్వంతో వ్యవహరించాలి. వారికి కనీస వేతనం అందించడం మన బాధ్యతగా గుర్తించాలి. నగరాల ప్రగతిని మనం కేవలం జిడిపి (+ఞూ) అంకెల్లోనో, ఫ్లైఓవర్ల పొడవులోనో కొలవకూడదు. ఆ నగరంలో చిట్టచివరి వరుసలో ఉన్న పేదవాడు ఎంత గౌరవంగా బతుకుతున్నాడు అనేదే నిజమైన అభివృద్ధికి కొలమానం. భారత దేశం వికసిత్ భారత్ గా మారాలంటే, మన నగరాలు సంపదను సృష్టించడమే కాదు, ఆ సంపదను అందరికీ సమానంగా పంచే వేదికలుగా మారాలి. నగరీకరణ ఒక శాపం కాకూడదు, అది ప్రతి భారతీయుడికి ఒక ఉజ్వల భవిష్యత్తును ఇచ్చే వరం కావాలి. అప్పుడే మన నగరాలు నిజమైన వెలుగులను నింపుకుంటాయి.

డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## శివన్నగూడెంలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' గ్రామసభ



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం, శివన్నగూడెం గ్రామంలో గురువారం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)లో భాగంగా, గ్రామసభ అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో, భాగంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రధానంగా చర్చించారు. ?గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి అధ్యక్షతన, జరిగిన ఈ సభలో ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక గ్రామంలో చేపట్టాల్సిన, అత్యవసర అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడమే, ఈ 99 రోజుల కార్యాచరణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం, మరుగున పడిన పనుల కోసం, సొంత నిధులతో అయినా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ప్రజలు చెప్పుకునే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని, నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతానని అన్నారు. అనంతరం ప్రభుత్వ లక్ష్యాలను, ప్రగతి ప్రణాళిక వివరాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామసభలో ప్రజల నుండి వినతులను స్వీకరించడంతో పాటు, గ్రామ సమస్యల గుర్తింపు, వాటి పరిష్కార మార్గాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకత పాటిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పాల్గొని, ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లక్ష్మి, పాలక వర్గం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వీఓలు పాల్గొన్నారు..



## సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్

**చౌటుప్పల్, ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ :** సర్దార్ సర్వాయి పాపన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 16 వ వార్డులో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణకు గర్వకారణమైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరుడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన త్యాగాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆయన చూపించిన మార్గం మనకు ప్రేరణగా నిలవాలని, సమానత్వం, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

## ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి

### ఆల్విన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరు తమ చుట్టుప్రక్కల గల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోగల రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ వీధిలో రోడ్లపై పేరుకుపోయిన మట్టి కుప్పలు చెత్త తీసివేసే కార్యక్రమానికి ఆల్విన్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి, జవాన్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొని రామకృష్ణ వీధిలో రోడ్లు శు




భ్రం చేయించారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మా కాలనీలో ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయుటకు మున్సిపల్ అధికారులకు అందుబాటులో ఉండి కాలనీలో ఏ సమస్య ఉన్న క్షణాల్లో పరిష్కరించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు, సూర్యనారాయణ, శ్రీధర్, ప్రసాద్, నాని, రమణ, బాబి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో పర్యావరణ చర్యలపై కేంద్ర బృందం పరిశీలన



**మందంమర్రి,ఏప్రిల్ 2 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి మందమర్రి ఏరియాలో చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల బృందం గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కేంద్ర పర్యావరణ శాఖ సలహాదారు తరుణ్ కత్తుల నేతృత్వంలోని బృందం, సింగరేణి కార్పొరేట్ జి.ఎం (ఎన్విరాన్మెంట్) సైదులు, ఏరియా జి.ఎం ఎన్.రాధాకృష్ణలతో కలిసి రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ గని పరిసరాలను సందర్శించింది. గనుల వద్ద అమలు చేస్తున్న కాలుష్య నివారణ చర్యలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రావెలింగ్ రోడ్ల వెంబడి చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్, గనుల పరిసరాల్లో పెరిగిన పచ్చదనాన్ని పరిశీలించిన కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఏరియాలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు, ఫిల్టర్ బెడ్ల పనితీరును తనిఖీ చేసి, నీటి శుద్ధి, పునర్వినియోగంపై సూచనలు చేసింది. అనంతరం ఎస్‌డిటిసి కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పర్యావరణ సమతుల్యత కోసం చేపడుతున్న చర్యలను అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పర్యావరణ నిబంధనల అమలులో ఏరియా యాజమాన్యం చూపుతున్న చొరవను కేంద్ర బృందం అభినందించింది. ఈ పర్యటనలో ఎస్.ఓ టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, ఆర్‌కే ఓసి మేనేజర్ పంకజ్, ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యరుగండ్లపల్లి ప్రగతికి గ్రామసభతో శ్రీకారం

### ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం యరుగండ్లపల్లి గ్రామంలో, గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా, గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ, గ్రామాభివృద్ధికి బాటలు వేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సభకు హాజరైన గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించిన అధికారులు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో చేపట్టాల్సిన అత్యవసర పనులు, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించి, ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారి శేఖర్, గ్రామ కార్యదర్శి శ్రవణ్, ఉప సర్పంచ్ చామకూర క్రిష్ణమ్మ, వార్డు సభ్యులు వల్లంల యాదయ్య, పల్లేటి వెంకటయ్య, ముద్దం వెంకటయ్య, ఉప్పునూతుల అబ్బయ్య, అయితగొని జయమ్మ, ఆకారపు శ్రీనుతో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభల నిర్వహణ



### జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులే కాక గ్రామస్తులు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించడం జరిగింది.పులు మామిడి, నవాబ్ పేట్, మైతాభ్ ఖాన్ గూడ గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా డిఎఓ రాజారత్నం పాల్గొని ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించారు. పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి గ్రామస్తులకు వినిపించారు.ప్రజాపాలన కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు.99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు, రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం, మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెంచే విధంగా గ్రామస్తులు చూడాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తయారుచేసి విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, షూలు, స్టేషనరీ తదితర వస్తువులు అందించడం జరుగుతుందన్నారు.అనుభవాగ్యైన ఉపాధ్యాయులతో విద్య బోధించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో తమ తమ పిల్లను చదివించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామస్తులు అందరూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ,సర్పంచులు నర్సిములు,నర్సింహా రెడ్డి, దుర్గయ్య,గ్రామ ప్రత్యేక అధికారులు,ఉప సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చిత్రపురి కాలనీలో వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

### భక్తుల సందడి -- ఆధ్యాత్మికోత్సాహంతో మారుమోగిన వీధులు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** చిత్రపురి కాలనీలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తిశ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రను స్థానిక ప్రముఖులు శ్రీ వల్లభనేని అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, కాలనీలో భక్తి పరవశం వెల్లివిరిసింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మంగళవాయిద్యాలు, జై శ్రీరామ్ నినాదాలతో శోభాయాత్ర హెచ్‌ఐజీ ప్రాంతం నుంచి ప్రారంభమైంది. ఎంఐజీ, డూప్లెక్స్ ప్రాంతాల మీదుగా ఎల్‌ఐజీ రామాలయం వరకు సాగిన ఈ యాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. యువత బైక్ ర్యాలీలతో సందడి చేయగా, చిన్నారులు, మహిళలు, వృద్ధులు భక్తి గీతాలు పాడుతూ యాత్రలో పాల్గొనడం విశేషం. కొంతమంది కళాకారులు కర్రసాము, భజనలు ప్రదర్శిస్తూ భక్తులను అలరించారు. మార్గమధ్యంలో భక్తులకు పానీయాలు, ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ శోభాయాత్రతో చిత్రపురి కాలనీ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తి భావనలు ఉట్టిపడిన వేడుకగా నిలిచింది. హనుమాన్ జయంతి వేడుకలు కాలనీలో సామరస్యాన్ని, ఐక్యతను మరింత బలపరిచాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చిత్రపురి మాజీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, మాజీ సెక్రెటరీ దొరై, మాజీ కౌన్సిలర్ వల్లభనేని హైమాంజలి, కమిటీ సభ్యులు రఘు, లలిత, రమేష్, అలహరి, వేణు తదితరులు పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి కార్యక్రమాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దారు...

# రాజేంద్రనగర్ లో ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన హనుమాన్ జయంతి శోభాయాత్ర



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్‌లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి, శక్తి, ఐక్యతకు ప్రతీకగా ఘనంగా నిర్వహించబడ్డాయి. హరి హర క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం యువతలో ఉత్సాహాన్ని, సమాజంలో ఐక్యతను ప్రతిబింబించింది. యువతులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహించిన శోభాయాత్ర లోమాణిక్యమ్మ కాలనీ, అంబేద్కర్ కాలనీ, శాంతినగర్, హనుమాన్ నగర్, జగ్జీవన్ రామ్ నగర్ ప్రాంతాల మీదుగా సాగింది. ప్రతి వీధి "జై శ్రీరామ్ -- జై హనుమాన్" నినాదాలతో మార్మోగింది. అంబేద్కర్ చౌరస్తా వద్ద హనుమాన్ చిత్రపటానికి పూలదండలు వేసి భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. తదనంతరం బుద్వేల్, ఉప్పరపల్లి మార్గంగా అత్తాపూర్‌లోని అనంత పద్మనాభ స్వామి కళా హనుమాన్ వరకు శోభాయాత్రను విజయవంతంగా కొనసాగించారు. ఈ యాత్ర యువతలో సేవా భావాన్ని, సమాజపట్ల బాధ్యతను మరింత బలపరిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు యువతలో దేశభక్తి, ధర్మపరమైన విలువలు పెంపొందాలని, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్, వేముల రామకృష్ణ, బాబురావు, వి. మల్లేష్, గుడిసె యాదయ్య, బాలరాజు ముదిరాజు, పి. రవీందర్, వై. హరగోపాల్, కిరణ్, ఎన్. పెంటయ్య, జస్వంత్, ధీరజ్ యాదవ్, జ్ఞానేశ్వర్, వై. అభినవ్, భాను కృష్ణతో పాటు వెటర్నరీ కాలేజ్ విద్యార్థులు మరియు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.....


# విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర

### కర్మాన్ ఘాట్ నుండి తాడ్బండ్ వరకు భారీ ర్యాలీ

**ఎల్బీనగర్ ఏప్రిల్ 2, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఎల్బీనగర్ నియోజకవర్గం, కర్మన్ ఘట్ హనుమాన్ దేవాలయం నుండి తాడ్ బాండ్ హనుమాన్ దేవాలయం వరకు హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయ యాత్రలో హయత్ నగర్,వీరన్న గుట్ట రామాలయం వద్ద డివిజన్ నాయకులు, వివిధ కాలనీల సభ్యులతో,కార్యకర్తలు మరియు హిందూ బంధువులందరితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు వీరన్న గుట్ట హనుమాన్ దేవాలయంలో నిర్వహించుకొని కర్మంఘాట్ వద్ద నుండి విశ్వహిందూ పరిషత్ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ సభ్యులు,బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్లు,రాష్ట్ర బీజేపీ నాయకులు మరియు వారితో పాటు కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న గుట్ట కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు,డివిజన్ లోని వివిధ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు,కార్యకర్త సోదర సోదరీమణులు,హిందూ బంధువులు భారీ సంఖ్యలో పాల్గొని యాత్రను ఘన విజయవంతం చేశారు.




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# మర్రిగూడ సమగ్ర అభివృద్ధికి గ్రామసభే కీలకం

## అనంతరం పశువుల సంత ప్రారంభోత్సవం.... సర్పంచ్ వీరమళ్ళ శిరీష-లోకేష్ గౌడ్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా, గురువారం సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై విస్తృతంగా చర్చించారు. అనంతరం, మండల కేంద్రంలో పశువుల అంగడిని కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ?సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకతతో అర్హులందరికీ అందేలా, చూడటంలో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి, 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రజలందరి భాగస్వామ్యంతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని పిలుపునిచ్చారు. ?ఈ సభలో నాంపల్లి సీఐ దూది రాజు, ఎస్ఐ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ మునయ్య, రవాణా అధికారి భాస్కర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి అఖిలేష్ గౌడ్, పంచాయతీ





కార్యదర్శి యూసుఫ్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామసభ అనంతరం, మర్రిగూడ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన, పశువుల అంగడిని సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మర్రిగూడ గ్రామానికి పూర్వ వైభవం తీసుకురావాలనే సంకల్పంతో, ఈ సంతను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, విజయవంతం చేయాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు నల్ల చంద్రశేఖర్ గౌడ్, జమీర్, హనుమంతు, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## జై శ్రీరామ్..జై హనుమాన్ అంటూ భక్తి జ్వాలలు రగిలించిన హనుమాన్ భక్తులు

### ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**బాలానగర్, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పవన్ పుత్రుడు, భక్తి, అతి బలవంతుడు, ధైర్యానికి ప్రతీక వీర హనుమాన్ జయంతి సందర్భంగా ఫతేనగర్ డివిజన్ అంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ పర్వ దినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానిక హనుమాన్ దేవాలయాలను సందర్శించి, అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల్లో వేడుకల సందడి నెలకొనగా, వేద మంత్రాల నడుమ స్వామివారికి అర్చనలు, అభిషేకాలు జరిపించి ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాన్ని పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని మరింత వైభవంగా మార్చారు.

## నిలువుటద్దం ఎడిటర్ ఎడ్లపల్లి నాగరాజుకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### ఐ ఎన్ టి యు సీ అధ్యక్షుడు కర్క నాగరాజు

**బాలానగర్, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి సీనియర్ పాత్రికేయుడు,




నిలువుటద్దం పత్రిక స్థాపకుడు ఎడ్లపల్లి నాగరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఐఎన్ టియుసి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ నాయకుడు కర్క నాగరాజు పాల్గొని వై. నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు మాట్లాడుతూ నిలువుటద్దం పత్రికను స్థాపించి కూకట్ పల్లి పత్రికా రంగంలో ఎడ్లపల్లి నాగరాజు ఓ కొత్త చరిత్రను సృష్టించారని కొనియాడారు. స్థానిక రాజకీయాలు, ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండి ప్రజల వాణిని వెలిబుచ్చిన పత్రికగా నిలువుటద్దం గుర్తింపు పొందిందని తెలిపారు. పత్రికా రంగానికి ఆయన చేసిన సేవలు అమూల్య మైనవని, భౌతికంగా ఆయన మధ్య లేకపోయినా ఆయన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని భావోద్వేగంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే. సురేష్, జాయింట్ సెక్రెటరీలు వడ్డే నాగార్జున, పోలేపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఎడ్లపల్లి నాగరాజు సేవలు పత్రికా ప్రపంచంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

## వాడ వాడల ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రుడైన బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరామ భక్త హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రతి ఆలయంలోనూ భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. బాలాజీ నగర్, రాజీవ్ గాంధీ నగర్ లో జరిగిన ఆంజనేయ స్వామివారి జయంతి కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులను అభినందించారు. కార్యదీక్షకు సేవా తత్పరతకు ఆంజనేయ స్వామి ప్రబల ఉదాహరణగా రమేష్ పేర్కొన్నారు. హనుమాన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దేశాలు, గోవిందు, పుష్ప రెడ్డి, ప్రసన్నకుమార్, నాగరాజు, కృష్ణరాజు, సోను, నవీన్, నరసింహ, మహేందర్, ప్రశాంత్, నరేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



# బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** ప్రజలు అందరు కలిసి ఏకమై రాజ్యాధికారాన్ని సాధించవచ్చు అని నిరూపించిన ఒక గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ కింది పుష్పారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా బాలానగర్ లో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్నకుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల విప్లవ వీరుడు తెలంగాణ తొలి బహుజన వ్యవస్థాపకుడు, మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం అయ్యాడని అన్నారు. పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు, కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందనే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగద్రొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై



బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు, తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మహాత్మా జ్యోతిరావు పూలే కంటే ముందే సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు, రాచరికపు వ్యవస్థ నీడలో అగ్రకులాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా, జమీందార్లు, జాగీర్దాల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను. ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకొని మొఘలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ కమిటీ డైరెక్టర్ ఎరుపుల మహేందర్, యువ నాయకుడు బతుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ ద్వారానే ఇసుక సరఫరా చెప్పటాలి..: జిల్లా కలెక్టర్ దీపక్ తివారి..



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా ఆన్ లైన్ ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్, జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరిలతో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుకను పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పిపిటి ద్వారా ఇసుక ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకునే విదానాన్ని ఇడిఎం మహమ్మద్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఈఈపిఆర్ ఉమేష్, ఎడి మైనింగ్ సత్యనారాయణ, పెద్దేముల్, బషీరాబాద్, బొంరాస్ పేట్, తాండూర్ మండలాల తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రటరీలు, డిఈలు, ఎఈలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## కాళేశ్వరంలో హనుమాన్ విజయోత్సవ వేడుకలు

### మాడుగుల బాపు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా వీర హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారికి చందన అభిషేకాన్ని ఆలయ అర్చకులు మాడుగుల బాపు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మన్య సూక్త హవనం విశేషంగా జరిగింది, ఈ సందర్భంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించగా, ప్రత్యేక హోమం చేసి పూర్ణాహుతి కార్యక్రమాన్ని కూడా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో హనుమాన్ మాల దీక్షపరులు, భక్తులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొని భక్తి శ్రద్ధలతో సేవలు అందించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 02(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి తెలుగు బహుజన చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్లను సవాలు చేసి తరిమి కొట్టిన ధైర్యవంతుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు వీరమళ్ల యాదయ్య గౌడ్, కంత మహేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య గౌడ్, పెద్దగోని విష్ణు, పాలకూర్ల స్వామి, నీళ్ల యాదయ్య, నాతి సత్తయ్య, పాలకూర్ల జంగయ్య, పట్నం బాలకృష్ణ, బొంగు ముకేష్, బద్దం జంగయ్య, బాలగొని బాలరాజు, మొగుదాల ప్రదీప్, బద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల నివాస స్థలాలను పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నాన్ని మానుకోవాలి..

## నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** నడిగడ్డ తండావాసులు శేరిలింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయ ఆఫీసర్ కు గురువారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు. తదంతరం మేము గత 50 సంవత్సరాలకు పైగా ఈ ప్రాంతంలోనే జీవించుచున్నాము. మేమంతా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర మైనార్టీ వర్గాల చెందిన, వెనుకబడిన, పేదవాళ్ళము. ఈ ప్రాంతం చుట్టుపక్కల కూలి పనులు చేస్తూ మరియు ఇతర చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాము, మరో ప్రాంతానికి మమ్ములను వేరే ప్రాంతానికి తరలించిన మా జీవనోపాధికి తీవ్ర విఘాతం కలుగుతుంది. ప్రభుత్వం నుండి మాకుఎలాంటి లబ్ది కలగా పోయిన మాకు మేమే జీవనోపాధి కల్పించుకుని బతుకుతున్నాం. ఈ పరిస్థితుల్లో మరో ప్రాంతానికి తరలించి గృహ నిర్మాణం జరిపి మా జీవనోపాధికి ముప్పు చేయకండి, ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేసిన వాగ్దానాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కింద పేదలు నివసిస్తున్న స్థలాలలో ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ని అమలు చేయాలని అందులో భాగంగామా తండా లో ఉన్న పేద ప్రజల ఇండ్లకు ప్రతి ఒక్కరికి 5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు మేమున్న స్థలాల లో యధాతదము గా మా ఇండ్లు మేము నిర్మించుకొనుటకు ప్రభుత్వం అనుమతించాలని తండా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# మైనారిటీ యువతకు విదేశీ ఉద్యోగావకాశాలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఏప్రిల్ 2: (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవకాశాలు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విదేశీ ఉద్యోగాలపై అవగాహన కల్పించేందుకు మండల, జిల్లా స్థాయిలో శిబిరాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు వాట్సాప్ గ్రూపులు, నోటీసు బోర్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. పౌర సంబంధాల శాఖ ద్వారా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని తెలిపారు. విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు అర్హులైన విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వివరాలు తెలియజేయాలని సూచించారు. జర్మనీ, ఖతర్ (దోహా), గ్రీస్ దేశాలలో పలు ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జర్మనీలో నర్సింగ్, ఎలక్ట్రికల్/పవర్‌లైన్ టెక్నీషియన్, ఖతర్‌లో నర్సింగ్, గ్రీస్‌లో హాస్పిటాలిటీ, హౌస్‌కీపింగ్, వెయిటర్లు, బార్‌టెండర్లు, వంటమనుషులు, హోటల్ రిసెప్షనిస్ట్‌లు, స్పా థెరపిస్టులు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, లైఫ్‌గార్డులు తదితర ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థుల వయసు 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలని, సంబంధిత విద్యార్హతలు, ఇంగ్లీష్ పరిజ్ఞానం అవసరమని, 2–3 సంవత్సరాల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఎంపికైన వారికి వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కంపెనీ ద్వారా కల్పిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా/సీవీని tomcomglobal@gmail.com, tom-com.resume@gmail.comకు మెయిల్ చేయాలని సూచించారు. ఇతర వివరాలకు 9440048590, 9440049937, 9440051452, 8919047600 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



# ఘనంగా శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయ 30వ వార్షికోత్సవం

### హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాలి

### బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి బాలాజీ నగర్ శ్రీ సంజీవిని హనుమాన్ దేవాలయం 30 వ వార్షికోత్సవం, హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ చైర్మన్ గూడేపు కొండల్ రావు, గూడెపు నాగరాజు ఆహ్వానం మేరకు బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన అవశ్యకృత ఎంతైనా ఉందన్నారు. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, దైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ చేసిన బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ చౌరస్తాలో హనుమాన్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు అశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, పానకం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వంటి పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమల ప్రసన్న నగర్ మాజీ అధ్యక్షులు శేఖర్, ప్రదీప్ రెడ్డి, జగదీష్, రవీందర్రావు, రమేష్, నరహరి గౌడ్, మారుతి ప్రసాద్, అఖిల్, కళ్యాణ్, రాకేష్, జైహింద్, సోనాల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు చల్లని మజ్జిగ, పానకం పంపిణీ చేయడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

### మీరు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయి లో ఉండి పాఠశాల పేరు నిలబెట్టాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక పాఠశాలలోనిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకకు అనుకోని అతిధిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యా శాఖాధికారిసత్యనారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి తన ఆశీస్సులు అందించారు. వారితో కాసేపు సరదాగా గడిపి అనంతరం మధ్యాహ్న భోజనం చేసి, పాఠశాలను ఇంకా అభివృద్ధి చేయాలనీ ప్రధానోపాధ్యాయుల కు, ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. గురువారం ఒకరోజు స్వ పరిపాలన దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యేగా మేడి ఈశ్వర్ ప్రసాద్, కలెక్టర్ గా ఆలకుంట్ల అనుదీప్తి, డీఈవోగా లగ్గోని లక్ష్మి నర్సింహా, హెచ్ఎం గా బర్రె ఉపేందర్ ఇలా వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులు అనుకోకుండా వచ్చిన జిల్లా విద్యా శాఖాధికారి తమతో సంతోషంగా గడిపి ఎంతో ఆనందాన్ని అందించినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, మణిమాల కనకమ్మ, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలోని రెండవ అంగన్వాడీ కేంద్రం లో గురువారం రోజున అక్షరాభ్యాసం టి హెచ్ ఆర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి నవీన్ కుమార్, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, ఆయా రాజ్యలక్ష్మి, పిల్లల తల్లులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** స్థానిక 46వ డివిజన్ జూబ్లీ క్లబ్ నందు ఈరోజు వార్డ్ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సభలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో తమ డివిజన్ పరిధిలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు. ఇంటింటికి సంక్షేమం చేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఆరు గ్యారంటీలు తప్పక అమలు చేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రిగారి సందేశం చదివి వినిపించారు. ఎలక్ట్రిసిటీ ఏఈ క్రాంతి సింహ గారు మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్ లోనే 46వ డివిజన్లో మొదటిగా విద్యుత్ పనులకు మున్సిపాలిటీ నుంచి డబ్బు చెల్లించడం జరిగిందని, అందరికన్నా ముందుగా ఈ డివిజన్లో ప్రజా అవసరాలకు తగ్గట్టుగా కార్పొరేటర్ గారు పనిచేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారి షేక్ హైమద్, డివిజన్ ప్రత్యేక అధికారి సాయి, లైన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాణాల లక్ష్మణ్, తొగరు భాస్కర్, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, ఎమ్మె రామకృష్ణ, తుపాకుల మధు, మన్నె హరికృష్ణ, అంగన్వాడీ టీచర్లు, నగర దీపికలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రిపురంలో పాతకక్షల కారణంగా ఓ వ్యక్తి పై హత్యాయత్నం

### తీవ్రగాయాలకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు.

### ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్ - మారణాయుదాలు స్వాధీనం చేస్న్నన్న పోలీసులు.



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పాత కక్షల కారణంగా ఓ వ్యక్తి పై కత్తి , గొడ్డలి , కొడవలితో దాడికి పాల్పడిన సంఘటన ఇది. ఓ కేసులో ప్రధాన నింధతుడిని మట్టపెట్టడానికి ప్రత్యర్థులు ఈ హత్యయత్నానికి పాల్పడినట్లు తెలుస్తుంది. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గత ఏడాది మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన ఓ కేసులో శాస్త్రిపురంలో నివాసం ఉండే మహ్మద్ ఫహద్ అలియాస్ ఫహద్ బాబా ప్రధాన నింధితుడు. దాంతో పాతకక్షల కారణంగా మహ్మద్ ఫహద్ ను అంతమొందించాలని ఆ కేసు బాధిత వర్గానికి చెందిన యువకులు పథకం పన్నారు. ఆ పథకంలో భాగంగా బీకే పురం, శాస్త్రిపురం నివాసం ఉండే సయ్యద్ షాబాజ్ (19), గగన్‌పహాడ్ ప్రాంతానికి చెందిన రిజ్వాన్ బిన్ సులేమాన్ బహర్మ్జ్ (18), నవాబ్ సాహెబ్ కుంటకు చెందిన షానవాజ్ ఖాన్ ఏ సయ్యద్ షానవాజ్ ఖాన్ (20) గురువారం తెల్లవారు జామున ఫహద్ బాబా దాడి చేసి హత్య చేయాలనుకున్నారు. పథకంలో భాగంగా శాస్త్రిపురంలోని అదీబా హోటల్ సమీపంలో మహ్మద్ ఫహద్ అలియాస్ ఫహద్ బాబాపై కత్తి , గొడ్డలితో దాడి చేశారు. ఈ దాడిలో బాధితుడి తల వెనుక భాగం, ఎడమ చెవి, భుజంపై తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకుని బాధితున్ని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. తీవ్రగాయాలకు గురైన ఫహద్ బాబా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గరు నింధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. నింధితుల వద్ద నుంచి ఒక గొడ్డలి, కత్తి, కొడవలి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఈ నెల 26న హింధూసమ్మేళనం



గండిపేట(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరులో ఈ నెల 26వ తేదీన హింధూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బస్తీ ప్రముఖ్ యల్లంకి సత్యప్రియాచారి తెలిపారు. గురువారం శారదాధామం ప్రాంగణంలో వివిధ కాలనీల వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హింధూ సమ్మేళన కమిటీని ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ సుమారుగా 4 వేల పైచిలుకు కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయటకు కార్యచరణ చేస్తూ కార్యక్రమస్వరూపం, విధివిధానాలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేదీన సాయంత్రం ఈ హింధూ సమ్మేళన కార్యక్రమం ఉంటుందన్నారు. బస్తీల వాసులంతా పాల్గొని ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరుపుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్తులు కావాలని కోరారు. హింధూ సమ్మేళన కమిటీ అధ్యక్షులుగా హరీశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా బుర్ర అభినవ్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బస్తీల వాసులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే మొదటి ప్రాధాన్యత

## చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,ఏప్రిల్ 02, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లోని 20 వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకే తమ మొదటి ప్రాధాన్యతని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. చౌటుప్పల్‌లో 20 వార్డులలో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో "ప్రజా పాలన- ప్రగతి నివేదిక "99 సభలు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 20 వార్డుల్లో వార్డు సభల నిర్వహణ విజయవంతంగా జరిగిందన్నారు. ప్రజలతో మమేకమై అర్జీలు స్వీకరించిన వార్డు కౌన్సిలర్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు సభల్లో కౌన్సిలర్లు మాట్లాడుతూ...తమ వార్డుల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణ పారిశుధ్యం మొదలుకొని, మౌలిక సదుపాయాల కల్పన వరకు అన్ని పనులను వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య మరియు ఇతర పెన్షన్ల కోసం ప్రజల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని త్వరితగతిన పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సభల్లో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి పాల్గొని కౌన్సిలర్లకు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. కౌన్సిలర్ల నేతృత్వంలో విద్యుత్, ఆరోగ్య మరియు ఇతర శాఖల అధికారులు ప్రజల సమస్యలను రికార్డు చేసుకున్నారు. కౌన్సిలర్లు తమ వార్డులోని ప్రతి వీధి మస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అక్కడికక్కడే కొన్ని సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించారు. "ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కౌన్సిలర్లు వారధిలా పనిచేస్తున్నారని తెలిపారు.. పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయడమే తమ లక్ష్యం" అని ఈ సందర్భంగా కౌన్సిలర్లు స్పష్టం చేశారు. తమ వార్డుల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, వీధి దీపాలు మరియు తాగునీటి సమస్యలపై ప్రత్యేక నివేదికలు సిద్ధం చేసి పరిష్కరిస్తామని వారు ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చైర్ పర్సన్ మోగుదాల పావని తెలిపారు. ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన 20 వార్డులలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నియంత్రణకు వాల్ పెయింటింగ్ ద్వారా అవగాహన..

### వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం సంస్థ ఆధ్వర్యంలో వాల్ పెయింటింగ్...

**దేవరకొండ టౌన్ ఏప్రిల్ 02 పెన్ కౌంటర్ ప్రతినిధి..:** గురువారం రోజు పోలేపల్లి గ్రామం చందంపేట మండలం నల్గొండ జిల్లా యందు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు,వైఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం సంస్థ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాధి నివారణ కోసం వాల్ పెయింటింగ్ రాయించడం జరిగింది. ఈ సందర్భంగా జోనల్ సూపర్వైజర్ బాల జ్యోతి మాట్లాడుతూ,గ్రామంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేస్తూ,గ్రామపంచాయతీ పరిధిలో గల బొడ్రాయి దగ్గర ఉన్న గోడపై ఎయిడ్స్ వ్యాధి వ్యాపించే మార్గాలు,,నివారణ మార్గాలు,, టీవీ వ్యాధి లక్షణాలు,, ఏఆర్టి సేవలు,, సుఖ వ్యాధుల లక్షణాలు గురించి గోడపై వాల్ పోస్టర్ ను ఏర్పాటు చేయించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ లింకు వర్కర్ రజిత మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, అంగన్వాడీ టీచర్ కుంటాల పద్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గ్రామ సభ



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని అలుగునూర్ గ్రామం లో గురువారం ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గ్రామసభ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఒక వేదిక అని అన్నారు. గ్రామ ప్రజల చిరకాల వాంఛ తారు రోడ్డు త్వరలోనే నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పింఛను తో పాటు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోరెంట్ల వెంకన్న, ప్రత్యేక అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శి రమేష్ ,వార్డు సభ్యులు కొండలు ,ఉప్పమ్మ,దశరథ ,మమత,సత్యవేధ,విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనను అలవర్చుకోవాలి : సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

**మునుగోడు ఏప్రిల్ 02 క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు..సర్పంచ్ దంపతులను సన్మానించారు..హనుమాన్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు..వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన -పట్టణ ప్రణాళికల భాగంగా

# 48వ డివిజన్ లో వార్డు సభ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్లో ప్రజా పాలన - పట్టణ ప్రణాళికలో భాగంగా కార్పొరేషన్ అధికారులు స్థానిక ఎం బి గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల అవగాహన సదస్సులో భాగంగా పరిపాలన అధికారిని రజిని వార్డు ఆఫీసర్ ఉమేష్ అధ్యక్షతన అర్హులైన లబ్ధిదారులతో వార్డు సభ నిర్వహించారుప్రభుత్వ అధికారులు నిర్వహించిన ఈ వార్డు సభలో ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు పాల్గొని ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ మా డివిజన్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందటం లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, వితంతు పెన్షన్లు వృద్ధాప్య పెన్షన్లు 500 రూపాయల గ్యాస్ రాయితీ రేషన్ కార్డులు అందక అర్హులైన అనేకమంది పేద లబ్ధిదారులు ప్రభుత్వ అధికార్లకు మొరపెట్టుకున్న స్పందనలేదని దీనిపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెంటనే సంక్షేమ పథకాలను అందించాలని తెలియజేశారు. డివిజన్లో అనేక అభివృద్ధి పనులపై మంత్రివర్యులకు, జిల్లా అధికార్లకు, కార్పొరేషన్ అధికారులకు అనేక సార్లు వినతిపత్రం అందించిన స్పందన లేదని నిధులు అందక డివిజన్ లో అభివృద్ధి కుంటుపడిందని ఈ విషయంపై మంత్రివర్యులు, సంబంధిత అధికారులు పున: పరిశీలన చేసి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, మోటే కుమార్ శివ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ అమలు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ప్రజలకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్ సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు క్రిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలో ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద భూములు రిజిస్ట్రేషన్ చేసే సమయంలో సర్వే మ్యాప్ లు అందించే దిశగా ఇంటిగ్రేటెడ్ భూ భారతి పోర్టల్ రూపొందించామని అన్నారు. కూసుమంచి మండలంలో ఇక నుంచి రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటే ఆ వివరాలు సర్వేయర్ కు కూడా వెళ్తుందని అన్నారు. రైతులు ఇంటి వద్ద నుంచి కూడా స్లాట్ బుకింగ్ చేసుకునేలా పోర్టల్ తయారు చేశామని, రైతులు లాగిన్ కాగానే భూమి వివరాలు కనిపిస్తాయని, ఎన్ని ఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు చెల్లించిన తర్వాత గ్రామంలోని లైసెన్స్ సర్వేయర్ లాగిన్ కు వెళ్తాయని, రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేసి ఏడు రోజుల లోపు సర్వే పూర్తి చేస్తారని, ఈ వివరాలను సర్వేయర్ సిస్టంలో నమోదు చేశాక దరఖాస్తుదారుడైన రైతు సర్వే మ్యాప్ నకు యూనిక్, భూధార్ నెంబర్లు కేటాయిస్తారని భూభారతి పోర్టల్ లో కూడా వివరాలు నిక్షిప్తమవుతాయని అన్నారు. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ జనరేట్ చేసి పోర్టల్ లో అప్లోడ్ చేస్తారని ఈ ప్రక్రియలు దరఖాస్తు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ వస్తాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందుగా కూసుమంచి మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ అమలు చేస్తున్నామని ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా భవిష్యత్తులో మిగిలిన మండలాలకు దీనిని ప్రభుత్వం విస్తరిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అభివృద్ధి ప్రధాన ధ్యేయం : సర్పంచ్ రమాదేవి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామ పంచాయతీ అభివృద్దే ప్రధాన ధ్యేయం అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..గ్రామ పంచాయతీ పరిధిలోని 7వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వార్డు సభ్యులు బీమనపల్లి పవిత్ర కిరణ్ లతో కలిసి పనులను ప్రారంభించారు.ప్రతి వార్డులో సమస్యలు లేకుండా చూస్తామన్నారు.సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి.వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



## రేషన్ దందా మర్చిపోవాలి : రఘునందన్

మునుగోడు క్రైమ్ మిర్రర్: కిరాణంలో రేషన్ కొనడం అమ్మడం నేరమని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ అన్నారు.. మండల కేంద్రంలోని కిరాణా షాపులు తనిఖీ చేసి మాట్లాడారు.. కిరాణా షాపులు రేషన్ బియ్యం దందా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు షాపుల్లో రేషన్ బియ్యం కొని అమ్ముతున్నారని అలాంటి వారిని గుర్తించి మేము రేషన్ బియ్యం కొనము అమ్మము అని బోర్డు పెట్టేలా చేస్తామన్నారు.

## బాలానగర్ లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీ

### ఆంజనేయుడిని నమ్మినవారికి విజయం వెన్నంటే ఉంటుంది

### హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ



**బాలానగర్, ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో వాడవాడలా హనుమాన్ జయంతి వేడుకలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు అంగరంగ వైభవంగా జరిగాయి. ర్యాలీలో భాగంగా బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద జగద్గిరిగుట్ట హనుమాన్ ఆలయం హిందూ సేవా సంఘం అధ్యక్షుడు ప్రమోద్ మోదీ ఆధ్వర్యంలో వేలాది ద్విచక్ర వాహనాలతో ఆంజనేయ స్వామి విజయోత్సరాలిని ఘనంగా నిర్వహించారు. ఈ విజయోత్సవ ర్యాలీకి కూకట్ పల్లి జోన్ డిసిపి రితి రాజ్, ఏసీపీ నరేష్ రెడ్డి, సిఐ నరసింహారాజులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ విజయోత్సవ ర్యాలీ బాలానగర్ రాజు కాలనీ, నవజీవన్ నగర్, ఫతే నగర్, బాలానగర్ ఎక్స్ రోడ్, ఐడీపీఎల్ కాలనీ, గాంధీనగర్ వరకు ఈ ర్యాలీని వేలాది ద్విచక్ర వాహనాలతో నిర్వహించారు. ర్యాలీలో జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలతో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, రాజ్‌కుమార్ సింగ్, విష్ణు బంగర్వాల్, డా. సందీప్ భాయ్, ప్రమోద్ శర్మ, ముఖేష్ సింగ్, అజయ్, సునీల్, బల్బీర్ వాలియా, మనోజ్ శర్మ, ప్రిన్స్, కమల్, వికాస్, ప్రవేశ్, లాలన్ భాయ్, సోను తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 3-4-2026


# 3.4.వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం.. కౌన్సిలర్లు వంగూరి గోపి. సుల్తాని సుజాత రాంబాబు



**కోదాడ ఏప్రిల్ 02 (క్రైమ్ మిర్రర్):** కోదాడ: పట్టణ పరిధిలోనే తమ్మర లో 3.4 వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వార్డు సభ నిర్వహించారు. కౌన్సిలర్లు వంగూరి గోపి, సుల్తానీ సుజాత రాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నేసాహెబ్, కనగాల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నేసాహెబ్, కనగాల రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి పేద ప్రజలకు సన్నబియ్యం పథకం ద్వారా లక్షల మంది నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానదేననిదీ గుర్తు చేశారు రాష్ట్రములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అలాగే ఆరు గేరింటలను అమలు చేస్తూ ఇవ్వని గ్యారెంటీల్లో కూడా ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను తొందరపడి దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు అనంతరం మహిళలకి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏ ఈ ఓ నగేష్, హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం ప్రమీల, కవిత. మరియమ్మ, అంగన్వాడి టీచర్లు. మున్సిపాలిటీ నాలుగో వార్డ్ ఇంచార్జ్ సిద్దిల కోటేశ్వరరావు, తమ్మర కాంగ్రెస్ ఇంచార్జ్ షేక్ సొందు . షేక్ ఫిరోజ్. వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి సహకారంతో మణికొండ మర్రిచెట్టు వద్ద చలివేంద్రం ఏర్పాటు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ డివిజన్‌లోని మర్రిచెట్టు సర్కిల్ వద్ద శ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కొండకళ్ల నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వస్ఫూర్తి సభ్యులు బి.రవికాంత్‌రెడ్డి, సి.బీరప్ప, కేశిరాంరెడ్డి, జి.వినోద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ క్వార్టర్స్‌లో కన్నుల పండుగగా హనుమాన్ జయంతి వేడుకలు



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ క్వార్టర్స్ పైపులైన్ రోడ్డులో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పౌర్ణమి రోజున రామ భక్త హనుమాన్ జన్మదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. వీఆర్4సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మండువ మధుసూధన్ శర్మ పౌరహిత్యంలో ట్రస్టు ద్వార ఎలాంటి ఉసుం వసూలు చేయకుండా సంపూర్ణ పూజా సామాగ్రి సమకూరుస్తూ సామూహిక శ్రీ వీర వెంట సత్యనారాయణ స్వామి వ్రతం వినూత్న రీతిలో బ్రహ్మాండంగా నిర్వహించారు. ఈ వ్రతంలో దారిదాపు శతజోడి పుణ్య దంపతులు, వారి బంధు మిత్రులు సన్నిహితులు వత్రంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ తరపున సేవలందించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న దంపతులు, ఆలయానికి విచ్చేసిన భక్త జనుల సమక్షంలో వ్రతం జరుపుటకు సహాయ సహకారాలు అందించిన ఆలయ కమిటీ సభ్యులకు, బ్రహ్మోత్తములకు ట్రస్టు ద్వారా దుశ్శలవాలు కప్పి ఇతోచిత చిరు సత్కారం చేశారు. ఈ పూజల్లో మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు, ట్రస్ట్ సభ్యులు దిలీప్ కక్కడ్, ధర్మపురి సుమనళిని, హరిహరనాథ్‌రెడ్డి, మోహన్‌కుమార్ పాణిగ్రహి, ఆలయ పూజారి విశ్వనాథ్‌శర్మ, కమిటీ సభ్యులు జొన్నాడ లక్ష్మయ్య, ధనేశ్వర్, కేశవచారి, పాండు, జ్ఞానేశ్వర్, సదానందం, మల్లేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో హనమాన్ విజయోత్సవ ర్యాలీ



**గండిపేట(క్రైం మిర్రర్):** హనుమాన్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలోని హనమాన్ దేవాలయం నుంచి ఘనంగా హనుమాన్ విజయోత్సవ యాత్రను నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్రలో భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నిదానాలతో పండుగ వాతావరణంలో పాల్గొని భక్తులు సందడి చేశారు. ఈ ఊరేగింపులో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా

### వీరాంజనేయ స్వామి పల్లకి సేవ -- భక్తులతో కళకళలాడిన కాలనీ



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకరణలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. సాయంత్రం దేవాలయం నుండి ప్రారంభమైన పల్లకి సేవ కార్యక్రమం కాలనీలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా నిర్వహించారు. పల్లకిలో విరాజిల్లిన వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శోభాయాత్రలో భజనలు, మంగళ వాయిద్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం భక్తి పరవశంలో సాగి కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. దేవాలయ కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగా, భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, పగిడిమర్రి సూర్యనారాయణ, గద్దె యాదగిరి, కోట శ్యామ్ కుమార్, తిరుర్ నగర్ గోపాల్, కైరం కొండ శంకర్, నరసింహ, కోట పవన్ కుమార్, మధుగౌడ్, యాదగిరి భాస్కర్, ఉడుత సురేష్, అరుణ్, ఆలయ పంతులు మహేష్, బనానోల శివ, రావుల నవీన్, సంతోష్, దినేష్,కృష్ణ,చంద్రయ్య, ప్రవీణ్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు....

## నేరాలు నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయి

### మోటకొండూరు ఎస్సై డి అశోక్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 02:** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని, సీసీ కెమెరాలు ఉంటే నేరాలు చేయాలన్న ఆలోచన రాకుండా ఉంటుందని మోటకొండూరు ఎస్సై డి అశోక్ అన్నారు.ఆయన గురువారం మోటకొండూరు మండలంలోని తేర్యాలలో ప్రజాపాలన 99 రోజుల ప్రగతి నివేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయడంలో ప్రజలు సహకారం అందించాలని కోరారు. యువత 16 నుండి 19వరకు టీనేజ్ లో ఉన్నప్పుడు తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని ,గాలికి వదిలేస్తే పెడదారి పట్టే అవకాశాలు ఉంటాయని అన్నారు.గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితా లను నాశనం చేసుకుంటు న్నారని ఎవరైనా అలాంటివారు ఉన్నట్లయితే తమకు తెలియజేయాలని కౌన్సిలింగ్ ద్వారా వారి జీవితాలను మార్చే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. సర్పంచ్ మంత్రి లతా స్వామి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత సహకరించాలని అన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకారంతో శివాలయం నిర్మాణం,చెక్ డ్యాం, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు మంజూరు కోసం సిపారసు చేసి నట్లు,మంజూరు రాగానే పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో తేర్యాలను రైజింగ్ తేర్యాలగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ మహేష్ ,టి ఎ మంగమ్మ,ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, ఉప సర్పంచ్ బాజ మోహన్,వార్డు సభ్యులు బుంగపట్ల శ్రీను, చిన్నం రమేష్,రేగు రజిత,ఇంద్రాల ప్రహ్లాద,అండాలు, ఆశా కార్యకర్తలు అరుణ,అంగన్ వాడి కార్యకర్తలు మంగమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నీటి ఇబ్బందులను పరిష్కరించాలి

### బండ్లగూడ జాగీరు కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు

గండిపేట(క్రైం మిర్రర్): వేసవి కాలం ప్రారంభంలోనే ప్రజలు నీటి ఎద్దడి కారణంగా ఇబ్బందులు పడుతున్నారని బండ్లగూడ జాగీరు కార్పొరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ జలమండలి మేనేజర్ సాయివిజయలక్ష్మిని కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో వారం రోజులకు ఒకసారి మాత్రమే నీళ్లు వదులుతున్నారన్నారు. పీపరంచెరువు వంటి ప్రాంతాల్లో అయితే పది రోజులకు ఒకసారి వస్తున్నాయన్నారు. నీళ్లు సరైన టైమ్‌కి రావడం లేదని చాలా సార్లు ఉదయం 2 లేదా 3 గంటల సమయంలో వదులుతున్నారన్నారు. టైమ్ సెన్స్ కూడా లేదన్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్ చివరిలో, మే నెలలో ప్రజలు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా వీకర్ సెక్షన్స్, పాత గ్రామాల్లో బోర్లు లేవు కాబట్టి వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే వాటర్ ట్యాంకర్లు విపరీతంగా అమ్ముతున్నారు పైగా చాలా మంది ట్యాంకర్ డ్రై వర్లు రాష్ డ్రై వింగ్ కూడా చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో నీటి బిల్లులు మాత్రం డిమాండ్ ప్రకారం వసూలు చేస్తున్నారు కానీ సరైన నీటి సరఫరా మాత్రం చేయడం లేదన్నారు. ఈ సమస్యలపై వెంనటే చర్యలు తీసుకోని ప్రజలకు క్రమంగా నీటి సరఫరా చేయాలని కోరారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుదాం..



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం పట్టణంలో లకారం ట్యాంక్ బండ వద్ద సర్వాయి పాపన్న గౌడ్ జయంతి బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం బహుజనుల ఆత్మగౌరవ ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని లింగాల అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ అమరగానీ వెంకన్న మార్క లింగయ్య గౌడ్ పోతగాని వెంకటరమణ జక్కుల వెంకటరమణ పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ కు ఘనంగా నివాళులర్పించారు

## బండ్లగూడ జాగీరు కాలనీల్లో సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి



గండిపేట(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు కాలనీల్లో సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు కోరారు. ఈ సందర్భంగా బండ్లగూడ జాగీరులోని హిమగిరినగర్, సాయిరాంనగర్, మాధవ్‌నగర్ కాలనీలలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తికాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యలో వదిలేసిన డ్రైనేజీ నిర్మాణ పనుల కారణంగా డ్రైనేజీ నీరు ఉప్పొంగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆస్తిపన్నులు చెల్లిస్తున్నప్పటికి నూతన రోడ్లు వేయకపోవడంతో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. అలాగే గత ఐదు నెలల క్రితం రోడ్లను తవ్వి అలాగే వదిలేయడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికి రోడ్ల నిర్మాణ పనులను అధికారులు ఎందుకు చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను సరి చేసి నూతన రోడ్ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఎనిమిది నెలల బాలుడు మృతి



గండిపేట(క్రైం మిర్రర్): ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి ఓ ఎనిమిది నెలల బాలుడు మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండిపేటలో తేజస్ శ్రీకాంత్‌జాధవ్, భార్య రాధికలు నివాసం ఉంటున్నారు. వీరికి ఎనిమిది నెలల సౌరభ్ జాధవ్ ఉన్నాడు. బుధవారం మధ్యాహ్నం తల్లి, తమ్ముడుతో శ్రీకాంత్‌జాధవ్ పనికి వెళ్లాడు. తన భార్య రాధిక ఇంట్లోనే ఉండి సౌరభ్ జాధవ్‌ను చూసుకుంటూ ఇంట్లో బాబును పక్కన వేసుకోని నిద్రపోయింది. మధ్యాహ్నం సుమారు ఒంటి గంటలకు శంకర్ ఇంటికి వచ్చి ప్లేట్‌లో అన్నం తీసుకురావడంతో శబ్దం విని రాధిక మేల్కొని తన కుమారుడు కనిపించకపోవడతో వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో నీటి సంపు మూత తెరిచి ఉండటం గమనించి లోపల చూడగా పనిబిడ్డ నీటిలో తేలుతున్నట్లు కనిపించింది. వెంటనే బిడ్డను బయటకు తీసి 2 గంటల సమయంలో రేన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి బిడ్డను మృతుడిగా ప్రకటించారన్నారు. ఈ సంఘటనలో ఎవరిపైనా అనుమానం లేదని ఫిర్యాదుదారులు తెలిపారు. బిడ్డ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి పోయి మృతి చెందినట్లు ప్రాథమికంగా వెల్లడైందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల ముంగిటకే ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక: సర్పంచ్ మందుల నాగయ్య



**కోదాడ ఏప్రిల్ 02 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీలో గ్రామసభను గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ మందుల నాగయ్య కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి పాలకవర్గం అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు అన్ని వార్డులలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, ఫిర్యాదులను మున్సిపల్ కౌన్సిలర్లు సంబంధిత శాఖల అధికారులు స్వీకరించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక సమస్యలపై ప్రజలతో నేరుగా మమేకమవుతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన నాటి నుండి పేద ప్రజలకు సన్నబియ్యం పథకం ద్వారా లక్షల మంది నిరుపేదల ఆకలి తీరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానదేననిదీ గుర్తు చేశారు రాష్ట్రములో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అలాగే ఆరు గేరెంటలను అమలు చేస్తూ ఇవ్వని గ్యారెంటీల్లో కూడా ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను తొందరపడి దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు పూర్వకాలంలో మన పెద్దలు పంట చేతికి వచ్చిన తర్వాత ధాన్యమునను ఇళ్లల్లో కోట్లలలో నిల్వ ఉంచుకొని గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్మేవారిని ఇప్పుడు ప్రస్తుతం పంటను యంత్రాలతో కోసిన వెంటనే అమ్మి నష్టపోత తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని తెలిపారు ముఖ్యంగా తెలంగాణ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి గుడిబండ గ్రామ అభివృద్ధికి గ్రామ పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇర్లా జయసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్లా నరసింహారెడ్డి, పులి రాజారావు, సోంపంగు శ్రీను, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# రాష్ట్రంలో ప్రజా పాలన ఏర్పడిన తరువాత ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీఠ వేస్తుంది

### తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. శంషాబాద్ మండలం నర్ఖూడ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వార పేదల సొంత ఇంటి కల సాకారం అవుతుందన్నారు. గృహలక్ష్మి పథకం, భీమా పథకం, మధ్యాహ్నం భోజన పథకం గురించి గ్రామ ప్రజలకు వివరించారు. అదే విధంగా గ్రామ ప్రజల సహకారంతో నర్ఖూడ గ్రామాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిలని గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్‌యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ మహేష్‌ముదిరాజ్, మండల అధికారులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐలపూర్ మానిక్ యాదవ్ జన్మదిన వేడుకలు

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 02:** పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలపూర్ మానిక్ యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. మానిక్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, అభిమానులు, అనుచరులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు కూడ ముందుండి నిర్వహించే మానిక్ యాదవ్ రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. మానిక్ యాదవ్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. స్థానిక యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మానిక్ యాదవ్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం నియోజకవర్గంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# మునుగోడులో సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి



మునుగోడు క్రైమ్ మిర్రర్ : బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహాయోదుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహాగౌడ్ లు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రాలయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వసాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకూరి యాదయ్య గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, మారగోని అంజయ్య గౌడ్, సురిగి చలపతి గౌడ్, గురిజ రామచంద్రం, ఐతగోని లాల్ బహదూర్, గుంటోజు వెంకటాచారి, ఈదులకంటి కైలాస్ గౌడ్, పోలగోని ప్రకాష్ గౌడ్, జాజుల స్వామి గౌడ్, సురిగి నరసింహ గౌడ్, పంతంగి స్వామి గౌడ్, ఐతగోని విజయ్ గౌడ్, బొడ్డు చంద్రమౌళి, అనంత శ్రీనివాస్, సోమగాని రమేష్ గౌడ్, నేలపట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నా

### మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి
### భూ సమస్యలు పరిష్కారం చేయాలి
### ప్రభుత్వం అప్పటికి కళ్ళు తెరవకపోతే కలెక్టరేట్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష
### మొక్కజొన్న కొనుగోలు పై పరిమితిని వెంటనే ఎత్తివేయాలి
### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** భూ సమస్యల పరిష్కరించాలని, వెంటనే మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద ఉన్న పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కమిటీ సమావేశం ఆ సంఘం అధ్యక్షులు దివ్వెల వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1.85 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా 73 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. అదేవిధంగా అనేక వేల ఎకరాలలో వరి పంటను సాగు చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పంట చేతికొచ్చిందన్నారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు ప్రైవేట్ వ్యాపారులకం గత్యంతరం లేక అమ్ముకొని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మద్దతు ధర రూ.2400 రూపాయల ప్రకటించిదని, కానీ మధిర నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు రూ. 1600 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనివలన రైతు క్వింటాకు ఎనిమిది వందల రూపాయలు నష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న కొనుగోలుపై ప్రభుత్వం పరిమితి విధించటం సరైంది కాదన్నారు. రైతు వద్ద ఉన్న మొక్కజొన్న మొత్తం ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్కొక్క రైతు నుంచి 25 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని విధించిన పరిమితిని వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఎకరం నుంచి 40 క్వింటాలు దిగుబడి వస్తుందని, మిగిలిన పంట రైతులు ఎవరికి అమ్ముకోవాలని ఆయన ప్రశ్నించారు.గత సంవత్సరం భూ సమస్యల పరిష్కారం అంటూ పైలట్ ప్రాజెక్టు కింద బోనకల్లు మండలాన్ని ఎంపిక చేసి అన్ని గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారన్నారు. కానీ నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదన్నారు. భూ సమస్యల పరిష్కారం చేయకుండా రైతు సమస్యలు పరిష్కారం కావన్నారు. ఏప్రిల్ 7 న సాగర్ నీటిని బంద్ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినందని, కానీ ఏప్రిల్ చివరి వరకు సాగర్ నీటిని సరఫరా చేయాలని కోరారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 11వ తేదీన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కోరారు. జిల్లాలో ప్రధానంగా బోనకల్, చింతకాని, కొనిజర్ల మండలాలలో పెద్ద సంఖ్యలో మొక్కజొన్న కొనుగోలు చేశారని, ఈ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. రైతు సమస్యల పరిష్కారం కోసం దసలవారీగా రిలే, ధర్నాలు నిర్వహిస్తామని అయినా ప్రభుత్వం స్పందించకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ఆమరణ నిరాహారదీక్షకు కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. భూ భారతి చట్టం తీసుకొచ్చి ప్రజలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని కానీ నేటి వరకు దాని అమలు ఊసే లేదన్నారు. సాదా బైనామా లో వచ్చిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో బాధిత రైతులతో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు మడిపల్లి గోపాలరావు, కిలారి సురేష్, జోనిబోయిన గురవయ్య, దొండపాటి సత్యనారాయణ, తోటకూర వెంకట నరసయ్య, ఎర్రగాని నాగరాజు, గుడ్డురి ఉమ, ఎంద్రపల్లి రవికుమార్, గుడ్డురి వెంకట నరసయ్య, మడిపల్లి కిరణ్ బాబు, పులి యజ్ఞ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ..మునుగోడులో గ్రామ సభ





మునుగోడు క్రైమ్ మిర్రర్ : గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అని నల్లగొండ డి పిఓ శంకర్ నాయక్ అన్నారు.. గురువారం మునుగోడు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాలకూరి రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు..వివిధ శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.. అర్హులైన వారికి పథకాలు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.. ప్రతి ఒక్కరు సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలని సూచించారు...పలువురు వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి కావాల్సిన సదుపాయాల గూర్చి మాట్లాడి జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో యుగంధర్ రెడ్డి సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.